www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 29 ఆగస్టు 2023

వేగంగా స్పందన ఫిర్యాదుల పరిష్కారం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్పందన కార్యక్రమంలో భాగంగా అందే వినతులను వేగంగా పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో అందిన వినతులను ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆయా విభాగాల అధికారులు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ 2, ప్రజారోగ్య విభాగం 1 చొప్పున మొత్తం మూడు వినతులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ వెంకట ప్రసాద్, ఏసీపీ రామకష్ణుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో విద్యావంతులు ఉండాలి

- **రూ.680.44 కోట్లు విద్యాదీవెన లబ్ది**
- **నగరిలో బటన్ నొక్కి జమచేసిన సిఎం**

ప్రజాశక్తి - నగరి

'చదువుతోనే ఆత్మవిశ్వాసంతో బతకొచ్చు... పిల్లల జీవితాన్ని మార్చేది విద్య మాత్రమే..అందుకే చదువు ప్రతి కుటుంబానికీ, ప్రతి పిల్లవానికి అందాలి... అప్పుల పాలయ్యే పరిస్థితి తల్లిదండ్రులకు రాకూడదు..అందుకే పిల్లలకు అయ్యే ఫీజులను వందశాతం రీయింబర్స్ చేస్తూ తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం.. ప్రతి ఇంట్లో విద్యావంతులు ఉండాలనేదే నా లక్ష్యం' అని సిఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. క్రమం తప్పకుండా ఏప్రిల్- జూన్ 2023 త్రైమాసికానికి 9,32,235 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ 8,44,336మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగరి వేదికగా సిఎం జగన్మోహన్‌రెడ్డి బటన్‌నొక్కారు. పుత్తూరు- నగరి మార్గమధ్యంలో షిర్డీసాయి దివ్యధామం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభ వేదికపై మాట్లాడుతూ వందశాతం పూర్తి ఫీజును ప్రతి మూడు నెలలకోసారి రీయింబర్స్ చేస్తున్నామన్నారు.

సభా వేదికపై మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

పలు శంకుస్థాపనలు

ఈ కార్యక్రమంలో భాగంగా రూ.5.40 కోట్లతో నగరి లో 100 పడకల వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యశాల పునరుద్ధరణ పనులు, రూ.7.25 కోట్లతో సమీకత గిరిజనాభివద్ధి సంస్థ (యానాదులు), నెల్లూరు ఆధ్వర్యంలో పుత్తూరు లోని నందిమంగలం వద్ద ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల(బాలుర) శాశ్వత భవన నిర్మాణానికి, రూ.1.89 కోట్లతో నగరి పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణానికి సభా వేదిక వద్ద ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కె. నారాయణ స్వామి, జిల్లా ఇంఛార్జి మంత్రి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీ చరణ్, రాష్ట్ర అటవీ,విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాజంపేట, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి, ఎన్. రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.షన్మోహన్, జేసీ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా స్వాగతం

రేణిగుంట విమానాశ్రయానికి 9.53 గంటలకు చేరుకున్న సిఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిరాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం 10.10 గంటలకు చిత్తూరు జిల్లా నగరి కీలపట్టుకు హెలిప్యాడ్‌కు వెళ్లారు.

జగనన్న విద్యాదీవెన చెక్కును విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి



జగనన్నకు చెప్పకున్నాం.. రశీదు పొందాం..!

నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జగనన్నకు డైరెక్టుగా చెప్పుకున్నామని సిపిఐ, సిపిఎం నాయకులు డి.మహేష్, వెంకటేష్ పేర్కొన్నారు. నగరిలో జరుగుతున్న సభ వద్ద 'జగనన్నకు చెబుదాం'కౌంటర్‌లో అర్జీ సమర్పించి రశీదు పొందారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు 25వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వంద పడకలకు స్థాయి పెంచాలన్నారు. గాజులమండ్యం, నింద్ర మండలాల్లోని సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని, చేనేత కార్మికులకు కరెంట్ ఛార్జీలు తగ్గించాలన్నారు. వేణుగోపాలపురం, గాలేరు-నగరి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు.

జిల్లాలో 31,180 మందికి రూ.22 కోట్లు లబ్ది: కలెక్టర్

చిత్తూరుఅర్బన్: పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న విద్యాదీవెన కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. చిత్తూరు జిల్లా నగరి బహిరంగ సభా వేదిక నుండి మూడవ త్రైమాసికం (ఏప్రిల్ 23 - జూన్23) కు చెందిన ఫీజు రీయింబర్స్మెంట్ ఆర్థిక సాయాన్ని 9,32,235 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ రూ. 680.44 కోట్లను కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా అర్హులైన 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమ చేశారు. ఏప్రిల్- జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించి ఫీజురీయింబర్స్ మెంట్ కింద చిత్తూరు జిల్లాలోని 34,388 మందికి విద్యార్థులు సంబంధించి 31,180 మంది తల్లుల ఖాతాలకు రూ.22కోట్లు జమ కానున్నదని కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు.

సభకు హాజరైన విద్యార్థులు



కంప్యూటర్‌లో బటన్ నొక్కి విద్యాదీవెన నగదు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్న ముఖ్యమంత్రి

సిఎం సాక్షిగా బయటపడిన గ్రూపులు

జగన్మోహన్‌రెడ్డి సాక్షిగా కలవని చేతులు

నగరి: సిఎం జగన్మోహన్‌రెడ్డి సాక్షిగా మరోసారి నగరి నియోజకవర్గం రోజా ఇలాకాలో గ్రూపులు బయటపడ్డాయి. అసంతృప్తి జ్వాల ఏ స్థాయిలో ఉందంటే సిఎం పర్యటనకు ఏర్పాటు చేసిన బ్యానర్లో వ్యతిరేకవర్గీయులు ఆర్‌కె రోజా ఫొటోను ముద్రించనంత. సిఎం జగన్మోహన్‌రెడ్డే స్వయంగా ఈడిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కెజె శాంతి చేతిని మంత్రి ఆర్‌కె రోజా చేతిలో కలపాలని ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సున్నితంగా తిరస్కరించడం గమనార్హం. ఈ సన్నివేశం నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశమయ్యింది. మంత్రి రోజాకు వచ్చే ఎన్నికల్లో వైసిపి టికెట్ ఇవ్వరాదని, స్థానికులకే ఇవ్వాలని సిఎం సభ అనంతరం నియోజకవర్గంలోని వడమాలపేట, నగరి, నింద్ర, పుత్తూరు, విజయపురం మండలాల వైసిపి సీనియర్ నాయకులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి తీర్మానం చేయడమూ చర్చనీయాంశమయ్యింది. గత యేడాది మంత్రి రోజాను వ్యతిరేకిస్తున్న వైసీపీ మండల ఇంచార్జుల్లో నగరి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కేజే కుమార్ దంపతులు, వడమాలపేట మండల వైసీపీ ఇంచార్జి మురళీధర్ రెడ్డి, నింద్ర ఇంచార్జి చక్రపాణి రెడ్డి, పుత్తూరు ఇంచార్జి అములు, విజయపురం మండలం లక్ష్మీపతి రాజు లు మంత్రి రోజాను వ్యతిరేకిస్తూ సీఎంకు వినతిపత్రాన్ని అందించారు. అంతే కాకుండా గతంలో వీరు సీఎంను కలిసి వచ్చే ఎన్నికల్లో మంత్రి రోజాకు ఎమ్మెల్యే టిక్కెట్టు ఇవ్వరాదని, మంత్రి నిజమైన వైసీపీ నేతలను కేవలంగా చూస్తూ టీడీపీ నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏదిఏమైనా సిఎం సాక్షిగానూ గ్రూపుల జ్వాల ఆరనేలేదు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళి

పెంచిన ఛార్జీలపై మరో పోరాటానికి సిద్ధం

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు, ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన కామ్రేడ్ రామకష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల 23వ వర్ధంతి సందర్భంగా సోమవారం చిత్తూరు సిపిఎం కార్యాలయంలో నివాళులర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ 23 సంవత్సరాలు క్రితం చేసిన పోరాటం ఫలితంగా ఇప్పటివరకు ఏప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సాహసించడం లేదని, అయితే నేడు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలను రాష్ట్రంలో అమలు చేస్తూ భారీస్థాయిలో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారీగా భారం మోపుతున్నదని విమర్శించారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో విద్యుత్ చార్జీలు తగ్గేంత వరకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా 100శాతం పెంచిన నేపథ్యంలో విద్యుత్ అమరవీరులను స్మరించుకోవడం మరింత అవసరం ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని 30 నుండి 4 వరకు సిపిఎం చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కే.సురేంద్రన్, బాలసుబ్రమణ్యం, జ్యోతి, లోకనాథం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులిచ్చినా.. జమకాదే..!

- **సున్నా వడ్డీ కోసం బ్యాంకుల చుట్టూ అక్కచెల్లెమ్మలు..**

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

అక్కచెల్లెమ్మల బాధలు తీర్చేలా పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం బ్యాంకుల నుండీ స్వయం సహాయక సంఘాల మహిళలు తీసుకున్న బ్యాంకు రుణం తిరిగీ చెల్లించిన అక్కచెల్లెమ్మల ఖాతాల్లో సున్నావడ్డీ నిధులు తిరిగే చెల్లింపులకు పూనుకుంది. వైఎస్ఆర్ సున్నావడ్డీ పేరుతో వైసిసి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏటా స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకుల నుండీ తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగీ చెల్లించే వారికి వ్యక్తిగత ఖాతాలోల్లో సున్నావడ్డీ చెల్లిస్తోంది.

నాలుగో విడత సున్నా వడ్డీ ఈనెల 11వ తేదీ శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా మహిళ సంఘాల బ్యాంక్ ఖాతాలకు జమచేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 9.48 లక్షల స్వయం సహాయ సంఘాల్లోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో రూ. 1,353.76కోట్లు జమకావాల్సి ఉంది.

చిత్తూరు జిల్లా విషయానికి వస్తే వైఎస్ఆర్ సున్నావడ్డీ పథకం అర్హుత ఉన్న 34,286 మహిళా సంఘాల్లోని 4,39,958 మంది మహిళలకు రూ. 50.34కోట్లు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ కావాల్సి ఉంటుంది. జిల్లాలో మంత్రులు ఉషశ్రీచరణ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సున్నావడ్డీ మెగా చెక్కును డిఆర్‌డిఎకి అందించారు. అయితే ప్రభుత్వం సున్నావడ్డీకి అర్హులుగా ప్రకటించిన అనేక మంది బ్యాంకు వ్యక్తిగత ఖాతాల్లో నేటికి సున్నావడ్డీ జమకాలేదని స్వయం సహాయ సంఘాల మహిళలు వాపోతున్నారు.

బ్యాంకు చుట్టూ ప్రదక్షణలు..

సున్నా వడ్డీ పడిందా లేదా అనే విషయాన్ని తెలుసుకొనేందుకు స్వయం సహాయ సంఘాల్లోని అక్కచెల్లెమ్మలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వస్తోంది. సున్నావడ్డీపై బ్యాంకు అధికారులు ఎప్పడో ఒకప్పుడు పడుతుందంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు స్వయం సహాయ సంఘాల మహిళలు చెబుతున్నారు. సంఘమిత్రలు కూడా సున్నావడ్డీ ఎప్పుడు పడుతుందో చెప్పే పరిస్థితి లేదు. ఒక్కసారి బ్యాంకు వెళ్లివచ్చేందుకు రూ. 150 పై ఖర్చు చేయాల్సి వస్తోందటున్నారు. బటన్ నొక్కి చెక్కులు పంపిణీ చేసినా తమ వ్యక్తిగత ఖాతాల్లో సున్నావడ్డీ జమ కావాడం లేదంటున్నారు. జిల్లాలో అనేక మంది స్వయం సహాయ సంఘాల మహిళలకు నేటికి సున్నావడ్డీ నిధులు జమకాలేదు. ఇప్పటికైనా అధికారులు కల్పించుకొని బ్యాంకర్లతో చర్చించి సున్నావడ్డీ తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు కోరుతున్నారు.

ఈనెల 11వ తేది మెగా చెక్కును పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు (ఫైల్‌ఫోటో)

నిరుపయోగంగా నుంజర్ల ప్రాజెక్టు...

- **సెంటు భూమికి సాగునీరు లేని పరిస్థితి**
- **ఏళ్ల తరబడి కొనసాగుతున్న నిర్లక్ష్యం..!**
- **హంద్రీ నీవా అనుసంధానమే మార్గం**

ప్రజాశక్తి- యాదమరి:

20ఏళ్ల క్రితం కోట్ల రూపాయల వ్యయంతో సాగునీటి అవసరాల కోసం నిర్మించిన మంజర్ల ప్రాజెక్టు లక్ష్యం నీరుగారి పోయింది. కోట్లు వెచ్చించినా సెంటు భూమికి నీటిని సరఫరా చేయలేని దుస్థితిలో నేటికీ నిరుపయోగంగా దర్శనమిస్తోంది.. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిన ప్రాజెక్టు పరిస్థితి నానాటికీ దయనీయంగా మారుతోంది. 105 ఎన్సిఎఫ్‌టీల నీటి సామర్థ్యంతో సుమారు 350ఎకరాల భూములకు సాగునీటి సౌకర్యం అందించాలనే లక్ష్యంతో యాదమరి మండలం భూమిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రెండు కొండల నడుమ ప్రాజెక్టును నిర్మించారు.

ప్రాజెక్టు నిర్మించినా నెరవేరని లక్ష్యం..

ప్రాజెక్టు వ్యయం రూపాయలు రెండు కోట్లకు పైనే.. కుడి, ఎడమ కాలువలకు మరో రూ.60లక్షలు వెరసి ప్రాజెక్టు ఇంత భారీ వ్యయంతో రైతులకు సాగునీరు అందించాలనే ఆశయంతో 2000 సంవత్సరంలో నిర్మించినా.. ఇది నేటికీ తన లక్ష్యాన్ని చేరుకోలేదు. ప్రాజెక్టు నిర్మాణంలో సాంకేతిక లోపాలు ఉండడంతో గడిచిన 20ఏళ్లుగా సెంటు భూమికి సాగునీరు అందించిన పాపానపోలేదు. 15 ఎంసిఎ సామర్థ్యంతో నిర్మించిన ఈప్రాజెక్టును రెండు వైపులా ఏర్పాటు చేసి కాలువలు తవ్వారు, ఈ కాలువల ద్వారా సుమారు 350 హెక్టార్ల మేర సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు 60లక్షలతో కాలువను తవ్వారు. మధ్యమధ్యలో సిమెంటు తోనూ కాలువలు నిర్మించారు. కానీ ప్రస్తుతం పరిస్థితి ప్రాజెక్టు నుంచి ఏడు కిలోమీటర్ల మేర ఈకాలువ ద్వారా సుమారు 150 హెక్టార్‌లకు సాగునీరు అందించాల్సి ఉంది. ఇంత చేసినా నేటికీ ఒక్క సెంటు భూమికి సాగునీరు ఇచ్చిన పాపాన పోలేదు. కారణం ప్రాజెక్టు తూములు కంటే ఎత్తులో నిర్మించడం... దీంతో క్రమంగా శిథిలావస్థకు చేరాయి. ప్రాజెక్టు నిర్మించి అధికారులు నీటిని పొలాలకు తీసుకురావడంపై ఏమాత్రం దష్టి సారించడం లేదు. దీంతో గడిచిన 20 ఏళ్లుగా కొండలు నుంచి వచ్చే నీరంతా ప్రాజెక్టులో నిల్వ ఉంటుంది. వేసవిలో నీటి పరిమాణం తగ్గడం కారణంగా వర్షాకాలంలో మళ్లీ పెరగడంతో రైతాంగానికి ఏమాత్రం ఉపయోగపడని విధంగా తయారైంది. దీనికి తోడు వర్షాలు తగ్గిపోవడంతో ప్రాజెక్టు నిండిన సందర్భాలు తక్కువే..

నీవా నది కనుమరుగు....!

భౌగోళికంగా మండలంలో మధ్యలో విస్తరించిన నీవా నది సాగునీటి పరంగా రైతాంగానికి ఎంతో ప్రధానమైంది. ఈ నదిలో నీటి ప్రవాహం మండలంలో భూగర్భజలాలు విస్తారంగా ఉండి రైతులకు ఎటువంటి కష్టం లేకుండా సాగింది. అయితే రెండు కొండల నడుమ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంతో నది నుంచి వచ్చే నీరు భూమిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో మూడు చెరువుల మీదుగా నదిలోకి చేరి అక్కడ నుంచి చిత్తూరు వరకు ప్రవహిస్తుంది. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత నీటిప్రవాహం ఆగిపోయింది. ఇదే సమయంలో వాగులో ఇసుక తవ్వకాలు భారీగా జరిగాయి. గడిచిన దశాబ్దకాలంలో నదిలోని ఇసుక పూర్తిగా దోచేశారు. చాలా చోట్ల నీవానది వాగు నామరూపాలు లేకుండా పోయింది. ప్రస్తుతం ఇసుకాసురులు పరివాహక ప్రాంతాల మీద పడ్డారు. దీంతో మండలంలో నీటిఎద్దడి ప్రారంభమైంది. ఇప్పుడు కురుస్తున్న వర్షాలతో భూగర్భజలాలు పెరిగిన వేసవికాలం రావడంతో నీరు వెంటనే అడుగంటిపోతున్నాయి. భూగర్భ జలాలు వందల అడుగులకు పైగా పడిపోయాయి. ప్రతిఏటా వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువుల్లోకి వచ్చే నీటి పరిమాణంతో పాటు భూగర్భ జలాలు తగ్గిపోతుంది.

హంద్రీ - నీవా తోనే బతుకు....!

నుజ్జర్ల ప్రాజెక్టు నిరుపయోగంగా మారడం, నీవా నది రూపురేఖలు కోల్పోవడంతో మండలంలో సాగు, తాగునీటి పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరింది. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే తాగునీటి తీవ్రఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. ఈ పరిస్థితి మారాలంటే మండలానికి హంద్రీ-నీవా కాలువను యాదమరి మండలానికి పొడిగించాలి. బంగారుపాల్యం మండలం వరకు హంద్రీనీవా కాలువ నిర్మించనున్నారు. ఈ కాలువను ఇంకా పొడిగించి మండల పరిధిలోని గూటాల వంక, ప్రాజెక్టుకు కలపడం ఒకటే మార్గమని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈరెండు మేజర్ ప్రాజెక్టుల్లోకి నీరు చేరితే వాటి ద్వారా దిగువ మండలం వ్యాప్తంగా నీటినిల్వలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఈదిశగా సాగునీటి పారుదల శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి.

నాలుగో చిరుత బందీ

పదిరోజులు ఉడకాడించి బోనులోకి...

ప్రజాశక్తి -తిరుమల

శేషాచలం కొండల్లో చేపట్టిన ఆపరేషన్ చిరుత సక్సెస్ అయింది. నాలుగో చిరుత ఆదివారం అర్ధరాత్రి బోనులో బందీ అయింది. వారం రోజులుగా ఈ చిరుత కోసం అటవీ అధికారులు గాలిస్తున్నారు. బోను వద్దకు వచ్చినట్టే వచ్చి తప్పించుకుపోతోంది. ఈ చిరుత. సీసీ కెమెరాలకు చిక్కుతున్నా, అది బోను వద్దకు రావడంలేదు. అయితే రాత్రి ఏడోమైలు వద్ద ఎట్టకేలకు బోనులో చిక్కింది. దీంతో ఆపరేషన్ చిరుత సక్సెస్ అయిందని టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మొత్తం 4 చిరుతలు..

గతంలో ఓ బాలుడిపై దాడి చేసిన చిరుతను బంధించి తిరిగి అడవిలోనే వదిలిపెట్టారు. దాంతో కలిపితే మొత్తం 4 చిరుతలు బోనులో చిక్కాయి. ప్రస్తుతం బందీ అయిన చిరుతను తిరుపతి జూ పార్క్ కి తరలిస్తారు. అంటే మొత్తం జూలో 3 చిరుతలు ఉంటాయి. అడవిలో వదిలిపెట్టిన చిరుత జాడ ఇప్పటి వరకు కనపడకపోవడంతో అది దట్టమైన లోపలి ప్రాంతాల్లోకి వెళ్లి ఉంటుందని అంచనా వేస్తున్నారకు. తిరుమల కాలినడక మార్గం, ఘాట్ రోడ్డుకి సమీపంలో సంచరిస్తున్న మూడు చిరుతలను ఎట్టకేలకు బంధించారు.

ఈనెల 31న జిల్లాస్థాయి జనరల్ బాడీ సమావేశం

ప్రజాశక్తి- నగరి: ఈనెల 31వ తేదీన జిల్లాలోని పీఈటీలు, పీడీలు, ఏపీఆర్ఎస్, ఎపిఎస్‌డబ్ల్యుఆర్, కేజీబీవీఎస్‌లకు జనరల్‌బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు డీఈవో విజయేంద్రరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్‌బాబు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. చౌడేపల్లి, విజయవాణి రెసిడెన్షియల్ పాఠశాలలో 31వ తేదీ ఉదయం 8గంటలకు పీడీ రామచంద్ర అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో జోనల్, ఇంటర్‌జోనల్ క్రీడలపైన ఫిట్ ఇండియా, కేలో ఇండియా యాప్‌లపై అవగాహన ఏర్పరచడంతో పాటు శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు పీఈటీ, పీడీలను ఈ సమావేశమునకు తప్పక పంపాలన్నారు.

జీతాలు ఇప్పించండి సారూ..

పారిశుద్ధ్య కార్మికుల వినతి

ఎంపీపీ కి వినతిపత్రం అందజేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ప్రజాశక్తి- సోమల: పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ప్రజలు ఆరోగ్యంగా వీధులు పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు తమ విధి నిర్వహణలో దుమ్ము ధూళి చెత్తాచెదారంతో పోరాటం చేస్తూనే ఉంటారు. అలాంటి పారిశుధ్య కార్మికులకు ఆరు నెలలుగా తాము కష్టపడి చేసిన పనికి జీతాలు ఇవ్వకపోవడంతో ఆందోళన బాట పట్టారు. మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఇన్చార్జి ఈఓఆర్డి సుధాకర్ కుమార్‌కు జీతాలు ఇప్పించండి అయ్యా అంటూ తమ బాధను వెళ్ళబుచుతూ అర్జీ ఇచ్చారు. ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగరాజు, నవీన్, రామకష్ణ, సునీత, హరీష్, ఎల్లమ్మ, సీతమ్మ, రాములమ్మ, గంగులమ్మ, ప్రభు, కుమార్ పాల్గొన్నారు.

టిబి రోగులకు న్యూట్రిషన్ పంపిణీ

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ముక్తిభారత్ టీబి పేషెంట్లకు న్యూట్రిన్ సదుపాయ సరఫరా కార్యక్రమాన్ని ఆసుపత్రి చైర్మన్ చెంగారెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెంగారెడ్డి మాట్లాడుతూ టీబి పేషెంట్లకు ఆత్మధైర్యంతోపాటు న్యూట్రిషన్ ఎంతో అవసరమని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సౌకర్యాలు సదుపాయాలతో ప్రతి ఒక్కరికి వైద్యం అందుతుందని అతిత్వరలో అత్యాధునికి సదుపాయాలతో ఆస్పత్రి ప్రాంగణం అభివద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, పలమనేర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ప్రహల్లాద, పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి సర్పంచ్‌ను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: తెలుగుదేశం సర్పంచులను పోలీసులు అడ్డగించడం అత్యంత దారుణమని సర్పంచుల సంఘం రాష్ట్రకార్యదర్శి కుప్పాల మురళి, ఉమ్మడి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోక ప్రకాష్‌నాయుడు అన్నారు. సోమవారం నగిరిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభకు వెళ్లి గ్రామపంచాయతీలో 14, 15 ఆర్థిక సంఘం నిధులు 8660కోట్లు కేంద్ర ప్రభుత్వం పంచాయతీ అకౌంట్లో జమచేందని, ఆ నగదు దొడ్డిదారున వాడుకున్నారని తిరిగి పంచాయతీలలో జమచేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వాలని వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం అన్యాయమన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి- గంగవరం: తెలుగుభాషా దినోత్సవ సందర్భంగా మండలంలోని సాయినగర్‌లో ఉన్న తెలుగు సాహిత్య సాంస్కృతి సమితి నిర్వాహకులు తులసీనాథం నాయుడు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పద్యాలపోటీ నిర్వహించారు. ఈపోటీల్లో కీళ్లపట్ల ప్రాథమిక పాఠశాల చెందిన విద్యార్థులు మూడు బహుమతులు గెలుపొందారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు సోమవారం విద్యార్థులను అభినందించారు ఈసందర్భంగా తులసీనాథం నాయుడు మాట్లాడుతూ ఇటుంటి పోటీల వలన విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించడమే కాక జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని అన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు దశ్శాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోదర్ చంద్రబాబు, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నగరి పర్యటనలో భాగంగా సిఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డిని కలిసి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ టికెట్టును అభ్యర్థిస్తున్న నూక తోటి రాజేష్

సమస్యల వలయంలో 'గురుకులం'

- మౌలిక సదుపాయాలు లేక విద్యార్థుల అవస్థలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

రాళ్లు తేలిన గురుకులం ప్రధాన మార్గం



ప్రజాశక్తి- కుప్పం: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2020- 21 విద్యా సంవత్సరంకు గాను దళితుల విద్యాభ్యున్నతి కోసం వారికి అన్నిసౌకర్యాలతో ఉన్నతమైన గురుకుల విద్యను వసతి గహంతో పాటు ఆహారం, యూనిఫామ్, నోటు పుస్తకాలతో పాటు ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో పాటు కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టారు. కొండ ప్రాంతమైన ఛాలెంజ్‌గా తీసుకొని అధికారులను, కాంట్రాక్టర్లను నిద్రపోనికుండా బడుగు బలహీనవర్గాల గురుకులాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. అయితే ప్రారంభదశకు వచ్చేటప్పటికి కేవలం మౌలిక సదుపాయాలైన రోడ్డు సౌకర్యాన్ని మట్టితోనే ముగించాల్సిన పరిస్థితి అప్పటల్లో నెలకొంది. అంతేకాకుండా దళిత జాతీయ నాయకుడైన బాలయోగి పేరుపై ఆనాడు ప్రారంభించిన చంద్రబాబు ప్రభుత్వం 2019లో అధికారం కోల్పోవడంతో మాజీ ముఖ్యమంత్రి అయిన కుప్పం నియోజకవర్గంలో అభివద్ధిని సాధించలేకపోయారు. అందుకు కారణాలు కొన్ని రాజకీయ కారణాలు అయితే, అధికార పార్టీ కుప్పం నియోజకవర్గం పై వేసిన సీత కన్ను కావచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. 2019 కాలంలో చంద్రబాబు నాయుడు చేసిన విద్యాభివద్ధి కాక నేటివరకు నాలుగున్నర సంవత్సరాలు నేటి అధికారపక్షం ఏనాడు కుప్పం విద్యాభివద్ధిపై దష్టి సాధించలేదనడానికి శాంతిపురం మండలం కడపపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బడుగు బలహీన వర్గాల గురుకులమే తార్కాణం.

జాతీయ దళిత నాయకుడు బాలయోగి పేరు మీద ఉన్న ఈ గురుకులానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరును పెట్టడంతోనే తమవంతు అభివద్ధి లక్ష్యం నెరవేరిందని నేటి అధికారపక్షం అనుకుంటుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజ్యాంగ సష్టికర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును పెట్టినంత మాత్రాన బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కనీస వసతులు కల్పించకపోవడంపై విద్యార్థుల తల్లితండ్రులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యాసంస్థ ఇన్ని వసతుల కొరత ఉన్నా యాజమాన్య కషితో నేటికీ రాష్ట్రంలో అగ్రస్థానాలను విద్యార్థులు చేజిక్కించుకోవడం అక్కడ ఉన్న ప్రిన్సిపాల్, అధ్యాపకుల నిస్వార్థకషి వారి అంకితభావాన్ని తెలియజేస్తుంది. అయితే కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున కుప్పం నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న నాయకులు నేడు ఎమ్మెల్సీగా ఉండి కుప్పం అధికార ప్రతినిధిగా ఉన్న కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గ అసెంబ్లీ వైయస్సార్సీపి అభ్యర్థిగా స్వయంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన కేఆర్జే భరత్ అనునిత్యం ఈ గురుకులం ముందే ప్రయాణిస్తున్న ఇంతవరకు ఏఒక్కరు బడుగు బలహీన వర్గాల గురుకులాన్ని సందర్శించి, అక్కడి సమస్యలను స్వయంగా వెళ్లి తెలుసుకొనే ప్రయత్నం చేయలేదని అక్కడి విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సాంఘిక సంక్షేమశాఖ, జిల్లా కలెక్టర్ సంబంధించిన శాఖ అధికారులు ఈ గురుకులాన్ని స్వయంగా సందర్శించి విద్యార్థుల సమస్యలను వీక్షించి పరిష్కారమార్గాలపై రాజకీయాలకు అతీతంగా దష్టి సారించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

పురవీధుల్లో ఊరేగిన శ్రీ సీతాకోదండ రాములవారు

ప్రజాశక్తి- కార్వేటినగరం: తెపోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం శ్రీసీతా కోదండ రాముల వారు పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగారు. వేకువ జామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూలవిరాట్ను పట్టువస్త్ర సుగంధరభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 9 గంటలకు శ్రీసీతా కోదండరాముల వారి ఉత్సవ విగ్రహాలతో పాటు లక్ష్మణ ఆంజనేయ స్వామివారి విగ్రహాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు దీర్చి పురవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ రమేష్ బాబు, ఏకంబరం, ఆలయ అధ్యక్షుడు సురేష్ కుమార్, టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



పురవీధుల్లో ఊరేగుతున్న కోదండ రామస్వామివారు

దాతల ఆపన్న హస్తం అభినందనీయం

యూనిఫామ్ అందిస్తున్న స్వర్ణ రవికుమార్ కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల దాతలు దాతత్వం చాటుకోవడం అభినందనీయమని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రీదేవీ అన్నారు. స్వర్ణరవికుమార్ మూడవ వర్ధంతిని పురస్కరించుకుని జూనియర్ కళాశాల విద్యార్థులు 35 మందికి రూ.50వేలు విలువ చేసే యూనిఫామ్‌ను స్వర్ణ రమేష్ కుటుంబ సభ్యులు సోమవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులను ప్రోత్సాహించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతల దాతత్వాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజుకుమార్, రాజ్యలక్ష్మి, అనురాధ, రాణి, సాహితి, శతి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, మునిశేఖర్, శ్రీనివాసులు, ఓ.రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి టిడిపి హయాంలోనే..

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు

మహిళల ఆర్థికాభివృద్ధి టిడిపి ప్రభుత్వం హయాంలోనే సాధ్యం అవుతుందని జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు అరుణ అన్నారు. మండలంలోని నెల్లేపల్లె పంచాయతీ అప్పిరెడ్డి కండిగ ఆదివారం రాత్రి టిడిపి మహాశక్తి కార్యక్రమంలో భాగంగా పలువురు నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక కష్టాలు తీరాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్, జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అభివద్ధి సాధించాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో కోదండరెడ్డి, సుబ్రమణ్యం, నీరజాక్షులు రెడ్డి, వెంకటేష్ యాదవ్, సురేంద్ర బాబురెడ్డి, సుధాకర్ నాయుడు, శాంతకుమార్, చిరంజీవి, రాజేంద్రన్, ఉలగనాధం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు అరుణ

మహిళలకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మహిళలకు ఆరోగ్యంపై అవగాహన సదస్సును మండల కేంద్రంలోని మహిళా సమాఖ్యలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యం, విద్యతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అలాగే కుష్టు, టీబీ వ్యాధుల వ్యాప్తి లక్షణాలు, నివారణ గురించి వివరించారు. పొగాకు, మద్యపానం, ధూమపానం వలన బిపి, షుగర్, గుండె జబ్బులు క్యాన్సర్ వంటి వ్యాధులు రావచ్చునని, మంచి అలవాట్లతో జీవన శైలిలో మార్పులు ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించగలమని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిసి వసంత, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన జయశంకర్ నాయుడు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ (పట్టభద్రుల) కంచర్ల శ్రీకాంత్‌ని సోమవారం కుప్పంలో ఎస్.ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని తాజా సమాచారాలను ఎమ్మెల్సీ చర్చించారు.

రాయితీ ఉలవలు పంపిణీ

ప్రజాశక్తి - రామకుప్పం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రైతు పక్షపాతిగా మిగిలిపోయారని ఎంపిపి సుబ్రమణ్యం, వైసిపి కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామకుప్పం మండల కేంద్రంలో రైతులకు సబ్సిడీ ధరలతో ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా 80 శాతం సబ్సిడీతో 21.6 రూపాయలకే కేజీ ఉలవల విత్తనాలు రైతులకు అందిస్తోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మురళీకష్ణ, వైఎస్ఆర్సిపి కోకన్వీనర్ చంద్రరెడ్డి, రైతు భరోసా కేంద్రం అధికారి మధురవాణి, ఉపసర్పంచ్ ఏజస్, అబ్దుల్, ఇలియాజ్, ప్రదీప్, అశోక్ పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి అద్దాలను డాక్టర్ పల్లవి అందించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అనే కార్యక్రమం గ్రామీణప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డాక్టర్ పల్లవి అన్నారు. సోమవారం మండలంలోని ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల చొక్కామడుగు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా గ్రామప్రజలకు వైద్యసేవలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల ప్రాంతాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

గ్రామస్తులకు కంటి అద్దాలు అందిస్తున్న డాక్టర్ పల్లవి

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

ప్రజాశక్తి- చౌడేపల్లి: కుక్కల దాడిలో నాలుగు గొర్రెలు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం మేరకు.. పంచాయతీ కేంద్రం లబ్దికకు చెందిన హేమంత్‌రెడ్డికి చెందిన గొర్రెల మందను సోమవారం మేతకని బయటకు తీసుకెళ్లి ఇంటికి వచ్చే సమయంలో గ్రామంలోని వీధికుక్కలు గొర్రెల మందపై దాడి చేశాయి. ఈదాడిలో నాలుగు గొర్రెలు అక్కడికక్కడే మరణించాయి. వాటి విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని రైతు వాపోయాడు. గ్రామంలో కుక్కలవల్ల ఇబ్బందులు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.

కోతుల బెడద

నియంత్రణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

ప్రజాశక్తి -పాలసముద్రం

అడవిలో ఉండాల్సిన కోతులు జనావాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. గ్రామంలో ఎటుచూసినా కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. ఇళ్లల్లో తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కూరగాయలు, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. విద్యుత్ తీగలను తెంపి వేస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇళ్లలోని ఆహార పదార్థాలు వస్తువులు చిందరవందర చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతుల బెడదతో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు ధ్వంసమవుతున్నాయి. ఇళ్లలో చొరబడి వీరంగం సష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో ఎదురు తిరిగి దాడి చేసే ప్రయత్నం చేస్తున్నాయి. కోతుల నియంత్రణకు అధికారులు ఇప్పటికైనా తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను బంధించి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వాటి నియంత్రణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల భారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..

- నవీన్ గ్రామస్తుడు వనదుర్గాపురం

కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. ఆహార పదార్థాలు, కూరగాయలను ఎత్తుకెళ్తున్నాయి. కూరగాయలు, ఇతర పంటలకు తీవ్రనష్టం కలిగిస్తున్నాయి. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే అవి దాడులకు దిగుతున్నాయి. అధికారులు వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలి.

IN THE COURT OF THE I Addl. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.NO. 451 of 2021
O.S.NO. 1097 of 2021

BETWEEN:
1. B.S. Vahika
2. B.S. Lipika .....Petitioners / Plaintiffs

AND:-
R.K. Harikrishna ......Defendant / Respondent

SUIT SUMMONS TO THE DEFENDANT / RESPONDENT

To
R.K. Harikrishna,
S/o Late Krishnaswamy,
aged about 50 years, Hindu, Business,
residing at D.No. 15-334,
Chamnthipuram,
Chittoor Town and District.
Mobile No. 6301664935.

The above suit and I.A.No. 451 of 2021 has been filed by the plaintiffs against the defendant his family members, their men, assigness, agents etc., to vacate the plaint schedule mentioned house and deliver the possession of the same to the Plaintiff, if they failed to do so order the same through the due process of law, and directing the defendant to pay the arrears of rent to the Plaintiff from May 2020 to till the date of eviction and the above case is posted for 29.09.2023 and that you are hereby requested to appear before the above said Hon'ble Court either in person or through advocate at about 10.30 a.m. on 29.09.2023. Failing which the case will be decided by setting you as expartee.

V. Jaya Kumar,
Advocate, Chittoor.

IN THE COURT OF PRL SENIOR CIVIL JUDGE OF CHITTOOR
E.A.No. 36 of 2023
E.A.No. 69 of 2014
O.E.P.No. of 2014
O.S.No. 57 of 2005

Between:
T.S.Narasimhulu(died) by LRs ...Petitioners/Decree Holders

And:
C.Murali & others ...Respondents/Judgement -debtors

NOTICE TO THE RESPONDENTS No.4,5,6 & 8 /JUDGEMENT DEBTORS NO.4,5,6 & 8

To:
R4) M.Umakanth, S/o Sasanthamoorthy, Partner of L.G.Industries, R/o D.No.4-1973/1, Durganagar Colony,Greamspet,Chittoor
R-5) Smt G.Padma W/o G.Ramesh Partner of L.G.Industries, R/o State Bank Colony, 2nd Cross, new apartments,Flat No.B,Srinivasa Nilayam, Morganipalli,Chittoor Town and District,
R-6) Smt C.Suneetha W/o C.Balaji, Partner of L.G.Industries, R/o D.No.22-274, Lawyers Colony,Chittoor Town
R-8)C.Balaji S/o C.Narayanaswamy Naidu R/at D.No.22-1103/E,SBI Colony, Chittoor Town and District

Sir /Madam,

The above named petitioners /decree-holders filed the above E.A and the above matter stands posted to **21-09-2023** for your appearance before the said court. Please be present before the said court on the said date at about **10-30 A.M** and to raise objections if any either in person or through an advocate, failing which the matter will be decided in your absence as exparte.

Sd/-N.VISWANATHA REDDY
Advocate for Petitioners/Decree-holders
Date:25-08-2023, Place:Chittoor

IN THE COURT OF PRL SENIOR CIVIL JUDGE OF CHITTOOR
E.A.No. 35 of 2023
E.A.No. 69 of 2014
O.E.P.No. of 2014
O.S.No. 57 of 2005

Between:
T.S.Narasimhulu(died) by LRs ...Petitioners/Decree Holders

And:
C.Murali & others ...Respondents/Judgement -debtors

NOTICE TO THE RESPONDENTS No.4,5,6 & 8 /JUDGEMENT DEBTORS NO.4,5,6 & 8

To:
R4) M.Umakanth, S/o Sasanthamoorthy, Partner of L.G.Industries, R/o D.No.4-1973/1, Durganagar Colony,Greamspet,Chittoor
R-5) Smt G.Padma W/o G.Ramesh Partner of L.G.Industries, R/o State Bank Colony, 2nd Cross, new apartments,Flat No.B,Srinivasa Nilayam, Morganipalli,Chittoor Town and District,
R-6) Smt C.Suneetha W/o C.Balaji, Partner of L.G.Industries, R/o D.No.22-274, Lawyers Colony,Chittoor Town
R-8)C.Balaji S/o C.Narayanaswamy Naidu R/at D.No.22-1103/E,SBI Colony, Chittoor Town and District

Sir /Madam,

The above named petitioners /decree-holders filed the above E.A and the above matter stands posted to **21-09-2023** for your appearance before the said court. Please be present before the said court on the said date at about **10-30 A.M** and to raise objections if any either in person or through an advocate, failing which the matter will be decided in your absence as exparte.

Sd/-N.VISWANATHA REDDY
Advocate for Petitioners/Decree-holders
Date:25-08-2023, Place:Chittoor